క్లుప్తంగా

లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్: దీర్ఘకాలంగా కోర్టుల చుట్టూ తిరగకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోదగ్గ కేసులను లోక్ అదాలత్‌లలో పరిష్కరించుకోవాలని హయత్‌నగర్‌లోని 14వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి సల్మా ఫాతిమా అన్నారు. శనివారం 7వ ఎంఎం కోర్టు జడ్జి సంకేత్ మిత్ర, మార్నింగ్ కోర్టు జడ్జి సుజాత, ఏపీపీ అరుణోదయకుమార్‌తో కలిసి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చిన్న చిన్న కారణాల వల్ల కేసులు పెట్టుకుని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించుకోవాలన్నారు ఏసీపీ భీంరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్, మహాత్మ, సత్యనారాయణ, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేశ్ నవరాత్రులు జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఏసీపీ శ్యామ్‌సుందర్

మలక్‌పేట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జరుపుకోవాలని మలక్‌పేట ఏసీపీ శ్యామ్ సుందర్ అన్నారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండప నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు సజావుగా కొనసాగడానికి మైత్రి కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల సహకారంతో సాధ్యమవుతుందన్నారు. పోలీసు శాఖ జారీ చేసిన నియమ నిబంధనలను మండప నిర్వాహకు లు తప్పకుండా పాటించాలని కోరారు.మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్, ఎస్సైలు జయంత్, నవీన్,సురేష్,శ్రుతిరెడ్డి, మలక్‌పేట మైత్రి కమిటీ కన్వీనర్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

చెట్లుంటే క్షేమం.. లేకుంటే క్షామం

జలమండలి ఏడీ జాల సత్యనారాయణ

మన్సూరాబాద్: చెట్లుంటేనే క్షేమం.. లేకుంటే క్షామమే ఉంటుందని జలమండలి సహాయ సంచాలకుడు (ఏడీ), భూగర్భజల విభాగం ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ అన్నారు. సేవ్‌ఎర్త్ ఫౌండేషన్, టెక్కీ రైడ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నాగోలు డివిజన్ పరిధి హనుమాన్‌నగర్ కాలనీలో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్రతి ఇంటి ముందు తప్పనిసరిగా మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు టి.సురేందర్, రఘుశ్రీ, సత్తయ్య, విజయ్‌ప్రతాప్ మహారాజ్, సుభాష్, పృథ్వీ, భూపాల్, రాఘవేందర్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం పాత్ర కీలకంగా ఉంది

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రవదన్

నాగోలు: తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర చాలా కీలకంగా ఉందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రవదన్ అన్నారు. 9 ఏళ్ల మోదీ పాలనపై బీజేపీ రంగారెడ్డి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మేధావుల సదస్సు ఎల్‌బీనగర్‌లోని కుషాల్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రవదన్ మాట్లాడుతూ, రాష్ట్రాల పన్నుల వాటాను కేంద్రం 32 శాతం నుంచి 43 శాతానికి పెంచిందన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు పన్నుల వాటా రూపంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.1,60,000 కోట్లు ఇచ్చిందని చెప్పారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు తెలంగాణకు అందిన నిధులు రూ. 45,169 కోట్లు కాగా, బీజేపీ దీనికి 3.54 రెట్లు అధికంగా ఇచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రూ. ఐదు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని చంద్రవదన్ చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, క్లాం నవ జీవన్‌రెడ్డి, కటకం నర్సింగ్‌రావు, రాష్ట నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నాగోలు: విద్యార్థులు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగోలు సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం నాగోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, వాట్సాప్ డీపీలతో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి తర్వాత బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. లక్కీ లాటరీ, బహుమతులు, ఇన్సూరెన్స్ పేరిట వాట్సాప్ మెస్సేజ్‌లు, ఈ మెయిల్స్ పంపి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఢిల్లీ హర్యానా ప్రాంతాల నుంచి వచ్చే ఫేక్ కాల్స్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఎస్‌ఐ శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వదిలేద్దాం
- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- గణేశ్ నవరాత్రులకు సిద్ధమౌతున్న మండపాలు



వనస్థలిపురంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న మట్టి గణపతులు



మట్టి గణపతులతో జాగృతి అభ్యుదయ సంఘం ప్రతినిధులు

వనస్థలిపురం: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్నాయి.... అప్పుడే కాలనీల్లో పండగ కోలాహలం మొదలైంది. కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలు, అపార్ట్‌మెంట్లలో గణనాథుడ్ని నిలబెట్టడానికి ఏర్పాటు చేస్తున్నారు. భారీ, వెరైటీ విగ్రహాలు, సినిమా సెట్టింగ్‌లను తలపించే మండపాలు వంటివి సిద్ధం చేసుకుంటున్నారు. అయితే పర్యావరణ హితంగా గణపతి ఉత్సవాలు జరుపుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు...

కాలనీలలో యువత పెద్దయెత్తున ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారైన భారీ గణపతి విగ్రహాలను తమ మండపాలలో ప్రతిష్టిస్తుంటారు. అయితే పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ప్రతిష్ఠించవద్దని పర్యావరణ ప్రేమికులు సెలవిస్తున్నారు. రసాయనిక రంగులతో కూడిన విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తే ఆ నీరు కలుషితమవుతుందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికే చాలా వరకు మార్పు వచ్చిందని, 50 శాతానికి పైగా మండపాలలో మట్టి విగ్రహాలనే ప్రతిష్టిస్తున్నారని వారు చెబుతున్నారు. నగరంలో అతి పెద్దదైన ఖైరతాబాద్ గణపతిని కూడా మట్టితో చేయించడం శుభ పరిణామమని వారు తెలిపారు.

జాగృతి ఆధ్వర్యంలో అలుపెరుగని ప్రయత్నం...

గత 15 సంవత్సరాలుగా వనస్థలిపురంలోని జాగృతి అభ్యుదయ సంఘం పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతోంది. ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించి ప్లాస్టిక్ కవర్లకు బదులు బట్ట సంచులు వాడాలని ప్రజల్లో అవగాహన కలిగిస్తోంది. అలాగే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలు ప్రతిష్టించాలని అలుపెరుగని ప్రయత్నం చేస్తోంది. జీహెచ్ఎంసీ సహకారంతో ఈస్ట్ జోన్ పరిధిలో మొట్టమొదటగా ఒక్క రూపాయికే పర్యావరణ గణపతి ప్రతిమల పంపిణీ ప్రారంభించింది. చిన్నా, పెద్ద పరిమాణంలో, విభిన్న ఆకృతులలో మట్టి గణపతులను ఏటేటా ప్రజల వద్దకు తెస్తోంది. వనస్థలిపురంలోని రామాలయం ప్రాంగణం కేంద్రంగా మట్టి విగ్రహాలను అందుబాటు ధరల్లో మండప నిర్వాహకులు, అపార్ట్‌మెంట్ వాసులు, గృహస్తులకు అందజేస్తోంది. తమ వద్ద 6 అంగుళాల నుంచి 6 అడుగుల విగ్రహాలు, రూ. 40 నుంచి రూ. 20 వేల ధరల్లో లభ్యవుతాయని సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని వివరాలకు 8686259007 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని వందల కోట్లతో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం నాగోలు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం కాత్యాయని గార్డెన్స్‌లో నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజక పరిధిలో దాదాపు అన్ని కాలనీల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఎస్ఎన్‌డీపీ పనులు ఇప్పుడు సత్ఫలితాలు ఇస్తున్నాయని, కొన్ని కాలనీలకు ఇంకా వరద నీటి ముంపు సమస్య ఉందని, అక్కడ కూడా సమస్యను అధిగమిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన తాను నాగోలు డివిజన్‌తో పాటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగోలు డివిజన్ మాజీ కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, నాగోలు డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు ప్రమీల, సీనియర్ నాయకులు సతీష్‌యాదవ్, ఆజాద్, రమేష్, రాజు, మహిళా నాయకురాలు రంగేశ్వరి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

అంధ బాలికల హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరిస్తాం

దివ్యాంగుల శాఖ ఏడీఈ రాజేందర్



బాలికల సమస్యలు తెలుసుకుంటున్న స్వర్ణలతారెడ్డి

సైదాబాద్: మలక్‌పేట బీ–బ్లాక్ క్వార్టర్స్‌లోని ప్రభుత్వ అంధ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని దివ్యాంగుల శాఖ ఏడీఈ రాజేందర్ తెలిపారు. హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం అంధ బాలికలు నిరసనకు దిగిన విషయం విదితమే. దాంతో శనివారం ఏడీఈ రాజేందర్, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పగిళ్ల శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్ తదితరులు హాస్టల్‌ను సందర్శించారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలు చెపితే హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆహారం నాణ్యంగా ఉండటం లేదని, కుటుంబసభ్యలతో మాట్లాడటానికి ఫోన్ సౌకర్యం లేదని, హాస్టల్‌లో దోభీ అందుబాటులో ఉండటం లేదని బాలికలు తెలిపారు. అనంతరం ఏడీఈ మాట్లాడుతూ, బాలికల ఆరోపణల నేపథ్యంలో హాస్టల్ వార్డెన్‌ను, వంట పనివారిని మారుస్తామన్నారు. హాస్టల్‌లోని వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి మాట్లాడుతూ, బాలికల సమస్యలు పరిష్కారమయ్యేలా హాస్టల్ పరిస్థితులను దివ్యాంగుల శాఖ ఉన్నతాధికారులు, మలక్‌పేట ఎమ్మెల్యే బలాల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



కాలనీవాసులకు మొక్కలు అందజేస్తున్న మొద్దు లచ్చిరెడ్డి

ఎల్బీనగర్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శనివారం సేఫ్ ఎర్త్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై స్థానికులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్తను తరలించే సిబ్బందికి అందజేయాలని సూచించారు. అనంతరం ఆయన గాయత్రినగర్, బ్యాంక్ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీలో పర్యటించి గుంతలుగా మారిన కాలనీ అంతర్గత రహదారులు, విస్తరణకు నోచుకోని భూగర్భ డ్రైనేజీ, వెలగని వీధిదీపాలు వంటి సమస్యలను పరిశీలించారు. త్వరలో ప్రత్యేక నిధులతో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఆయన కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సేఫ్ ఎర్త్ అధ్యక్షుడు రవికాంత్, సభ్యులు శ్రీనివాస్ రంగారెడ్డి, వెంకటేష్, నాయకులు దుర్గాప్రసాద్, గణేష్, సులోచన, చిరంజీవి పాల్గొన్నారు.

అవస్థలపురంగా వనస్థలిపురం: జక్కిడి



వనస్థలిపురం డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

వనస్థలిపురం: వనస్థలిపురం అవస్థలపురంగా మారినా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజాచైతన్య పాదయాత్రలో భాగంగా శనివారం ఆయన వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్యనగర్, శ్రీకృష్ణానగర్, శక్తినగర్, వెంకటరమణ కాలనీ, శ్రీనివాసపురం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ప్రశాంత్ నగర్, అభ్యుదయనగర్, ఎఫ్‌సీఐ కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనస్థలిపురం హుడా ఆడిటోరియంను మినీ రవీంద్రభారతిగా మారుస్తానన్న ఎమ్మెల్యే హామీ నెరవేరలేదన్నారు. ఏరియా ఆసుపత్రిలో లిఫ్ట్ సౌకర్యం, వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుంటి జంగయ్యనగర్‌లో డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రభాకర్‌రెడ్డి కోరారు. నాయకులు ప్రకాష్, మోహన్‌రెడ్డి, భాను, రాణి తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయుడికి సహస్ర ఫలార్చన

నాగోలు: శ్రావణ మాసం చివరి శనివారం కావడంలో బండ్లగూడ శ్రీనివాసనగర్‌లోని అభయాంజనేయ ఆలయంలో స్వామివారికి 1,116 అరటిపండ్లతో సహస్ర ఫలార్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు లక్ష్మీ రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

అమృత కలశ యాత్రకు విశేష స్పందన

లింగోజిగూడ: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ముగింపు సందర్భంగా లింగోజిగూడ డివిజన్ బృందావన్ కాలనీలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి శనివారం నిర్వహించిన అమృత కలశ యాత్రకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ, దేశంలోని ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి దానితో ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో అమృత వాటికను నిర్మించనున్నట్టు తెలిపారు. దేశ ప్రజల సంఘటితకు ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు. నాయకులు విజయ్‌భాస్కర్, ప్రవీణ్‌గౌడ్, కృష్ణంరాజు, రమేష్‌యాదవ్, గణేష్, రాహుల్, రాజ్ విలక్షణ పాల్గొన్నారు.

ఓల్డ్‌మలక్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహ్మద్ షకీల్

చాదరఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహ్మద్ షకీల్ నియమితులయ్యారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఈ మేరకు ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షకీల్ శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలవగా, అభినందించిన ఆయన పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మహేశ్వరాన్ని పాతబస్తీలా మార్చాలని చూస్తున్నారు'

దిల్‌సుఖ్‌నగర్: భవిష్యత్‌లో మహేశ్వరం నియోజకవర్గాన్ని పాతబస్తీ తరహాలో మార్చేందుకు ఎంఐఎం నేత ఒవైసీతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓట్ల రాజకీయం చేస్తున్నారని బీజేపీ మహేశ్వరం అసెంబ్లీ ఇన్‌ఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకూ బీజేపీ కార్యక్రమాన్ని శనివారం ఆర్‌కేపురం డివిజన్‌లోని ఆర్‌కేపురం, టెలిఫోన్‌కాలనీ, అల్కాపురి, వాసవి కాలనీలలో శ్రీరాములు యాదవ్, నియోజకవర్గ అర్బన్ ఇన్‌ఛార్జి ధీరజ్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, వెంకట్ రెడ్డి, సుదర్శన్, వెంకటేశ్ సహా మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

మలక్‌పేట బీజేపీ టికెట్‌కు తిరుమల్‌రెడ్డి దరఖాస్తు

మలక్‌పేట: మలక్‌పేట అసెంబ్లీ బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత, ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్ సామ తిరుమల్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలు సామ మల్లారెడ్డి, నీరజ్, శివకుమార్‌రెడ్డి, మహేష్, శ్రీధర్, రాజులతో కలిసి నగర పార్టీ కార్యాలయంలో శనివారం కమిటీకి దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. పార్టీ అధిష్టానం తనకు పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మలక్‌పేటలో బీజేపీ పూర్వవైభవం తీసుకొచ్చేందుకు పని చేస్తామన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



నూతన కమిటీ సభ్యులతో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: బీజేపీని మరింతగా బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆపార్టీ మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సందడి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దేవేందర్‌లతో కలిసి సలీంనగర్‌లోని కార్యాలయంలో శనివారం జరిగిన మూసారంబాగ్ డివిజన్ కార్యకర్తల సమావేశానికి కార్పొరేటర్ హాజరయ్యారు. డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోగా.. అధ్యక్షుడిగా దినేష్ కొప్పుల, ఉపాధ్యక్షుడిగా ఉదయ్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా భేరి రంజిత్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. మలక్‌పేటలో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ కోరారు. సమావేశంలో నాయకులు జక్కా మోహన్‌రెడ్డి, వై. సురేందర్, కొంగర ప్రవీణ్, గణేష్, అంబాబాయి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థిత్వానికి వంగ దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న వంగ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌బీనగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు టికెట్ ఇవ్వాలని శనివారం చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో కౌన్సిలర్‌గా, ప్రస్తుతం డివిజన్ కార్పొరేటర్‌గా సేవలందిస్తూనే ఎల్‌బీనగర్‌లో బీజేపీ మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. తనకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధించి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, నాయకులు శ్యామల, శైలజ, విజయశ్రీ, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, దశరథగౌడ్, సుంకరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

జక్కిడి ప్రభాకర్ రెడ్డి



టికెట్ కోసం దరఖాస్తు చేస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని వనస్థలిపురానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, రైల్వే బోర్డు మెంబర్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, 1985లో సాహెబ్‌నగర్ బీజేపీ గ్రామ అధ్యక్షుడిగా, 1991లో ఎల్‌బీనగర్ పట్టణ బీజేపీ కార్యదర్శిగా, బీజేపీ మలక్‌పేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రెండు పర్యాయాలు, బీజేపీ ఏపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా, ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా, ప్రస్తుతం జిల్లా ఆహ్వానితుడిగా పనిచేసిన అనుభవం తనకు ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా సెక్రటరీ పంగ కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ చదివేందుకు రూ.50 వేల ఆర్థిక సాయం

సాక్షి ఎఫెక్ట్..



విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న తొడుపునూరి సతీష్

దిల్‌సుఖ్‌నగర్: 'ఎంబీబీఎస్ చదివేందుకు సాయం చేయండి' అంటూ ఈ నెల 8న సాక్షి దినపత్రికలో వచ్చిన వార్తా కథనానికి రుషిత చారిటబుల్ ట్రస్టు చైర్మన్, పారమిత పిల్లల హాస్పిటల్ డైరెక్టర్ తొడుపునూరి సతీష్ స్పందించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి సూచన మేరకు ఆయన అనాథ విద్యార్థి దాసరి మహంకాళి ఎంబీబీఎస్ కోర్సు చదివేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు.శనివారం ఆర్‌కేపురం డివిజన్‌లోని అనాథ విద్యార్థి గృహానికి వచ్చిన సతీష్ రుషిత చారిటబుల్ ట్రస్టు తరఫున విద్యార్థి మహంకాళికి రూ. 50 వేల చెక్కును అందజేశారు. దాతతో పాటు తన పరిస్థితిని పత్రికలో ప్రచురించి ఆర్థిక సాయం అందేందుకు సహకరించిన 'సాక్షి'కి ఈ సందర్భంగా విద్యార్థి మహంకాళి కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి, గృహం అధ్యక్షుడు మార్గం రాజేష్ పాల్గొన్నారు.

మజ్లిస్‌ను ఎదుర్కొని గెలుస్తాం: రవీందర్‌రెడ్డి



మలక్‌పేట బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసిన కొత్తకాపు రవీందర్‌రెడ్డి

సైదాబాద్: వచ్చే ఎన్నికల్లో మలక్‌పేట నియోజకవర్గంలో మజ్లిస్‌ను ధీటుగా ఎదుర్కొని బీజేపీని మొదటిసారి గెలిపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన సైదాబాద్ నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తరలి వెళ్లారు. మలక్‌పేట నియోజకవర్గం నుంచి టికెట్ కేటాయించాలని కోరుతూ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అనంతరం ఆయన సైదాబాద్‌లో మాట్లాడుతూ, గత మూడు ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచిన మజ్లిస్ ఎమ్మెల్యే మలక్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి శూన్యమన్నారు. పాతబస్తీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దీనికి మలక్‌పేట నియోజకవర్గం నుంచే ఓటర్లు శ్రీకారం చుడతారని, బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఆర్‌కేపురంలో దక్ష నగార్కర్ సందడి



సినీనటి దక్ష నగార్కర్ శనివారం ఆర్‌కేపురంలో సందడి చేశారు. వాసవి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించి చీరలను ప్రదర్శించారు.

– దిల్‌సుఖ్‌నగర్

మంత్రి కేటీఆర్‌ను కలిసిన శ్రీనివాస్ గుప్తా



బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇటీవల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా శనివారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా.

– నాగోలు

BEFORE THE MOTOR VEHICLES ACCIDENTS CLAIMS TRIBUNAL CUM-PRL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO. 54 OF 2021

Between:
Koduru Rajender Reddy, S/o Koduru Venkat Reddy, Aged about 44 years, Occ: Nil, H.No.B-1015, NGO's Colony, Vanasthalipuram, R.R District-70.
...Petitioner

AND

1) **MVSR Engineering College**, O/o Nadergul Village, Balapur Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana-501510, Rep.by M.V.Vasudeva Rao
2) **Midde Nagaraju @ M.Nagamalliah,** S/o Laxmaiah, Aged about 41 years, Occ: Driver, R/o Road No.9, Krushi Nagar Colony, Nagole, L.B.Nagar, R.R district.
3) **Go Digital General Insurance Ltd,** Rep.by its authorized signatory, O/o white House Block 3, Teachers Colony, Kundanbagh Colony, Begumpet, Hyderabad, Telangana-16. ...Respondents

To,
(Respdt.No.2) Midde Nagaraju @ M.Nagamalliah, S/o Laxmaiah, Aged about 41 years, Occ: Driver, R/o Road No.9, Krushi Nagar Colony, Nagole, L.B.Nagar, R.R district.

Whereas the Petitioner has filed the above MVOP against you and others for grant of compensation an amount of **Rs.1,20,00,000/-** for injuries sustained to him. The above case is posted to **03-10-2023** for your appearance. You are hereby summoned to appear in person or through your pleader with your defense if any at 10.30 a.m. on the above said date before the above said Hon'ble Court, failing which the above MVOP will be heard and determined ex-parte.

(By order of the Hon'ble Court)
Sd/- K.V.G.KRISHNA,
RAMADASU MOTE, Advocates,
Address for service
Plot No.23, H.No.3-8-273/A,
Road No.2 B, Chandrapuri Colony,
L.B.Nagar, Hyderabad.
Ph: 98488 33155, 98488 70359